ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 25.08.2024 సమయం :19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రేపు కృష్ణ జన్మాష్టమి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధనకర్ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

2. దేశంలో అనేక స్టార్టప్ లు పర్యావరణాన్ని ప్రోత్సహించే ప్రయత్నాలలో భాగస్వాములు కావడం హర్షనీయమని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు.

3. దేశ భవిష్యతును నిర్మించడంలో భారత మహిళల శక్తి అత్యంత ప్రధానమైనదని, గతంలో మహిళలకు ప్రవేశం లేని అన్ని రంగాలలోకి వారిని ప్రోత్సహించే దిశగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చెప్పారు.

4. భారత్ - అమెరికా దేశాల మధ్య సంక్లిష్టమైన శాస్త్ర, సాంకేతిక, శుద్ధ ఇంధన అంశాల సహకారాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ఈరోజు న్యూఢిల్లీలో ద్విపాక్షిక సమావేశం జరిగింది

**PREZ, VP - JANMASHTAMI**

రేపు భగవాన్ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధనకర్ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణుడు అర్జునుడికి బోధించిన శ్రీమద్ భగవద్గీత అత్యంత విలువైనదని మానవ జాతి సన్మార్గంలో నడిచేందుకు ప్రేరణ ఇస్తుందని, ప్రతి ఒక్కరూ భగవాన్ శ్రీ కృష్ణుని బోధనలను అలవరుచుకోవాలని రాష్ట్రపతి సూచించారు. శ్రీ కృష్ణ జన్మదినం రోజున ప్రజలు సత్ప్రవర్తనతో మెలుగుతామని, అందరి సంక్షేమం పట్ల బద్ధులై ఉంటామని ప్రతిజ్ఞ బూనాలని దేశ ప్రజలకు ఉపరాష్ట్రపతి పిలుపునిచ్చారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈరోజు పండగ జరుపుకుంటామని, ప్రేమ, విజ్ఞానం, సన్మార్గం కృష్ణుని జీవితం ద్వారా నేర్చుకోవచ్చని ఉపరాష్ట్రపతి వ్యాఖ్యానించారు.

**NSD**

## PM-MANN KI BAAT

రాజకీయ నేపథ్యం లేని లక్ష మంది యువతను రాజకీయ వ్యవస్థతో అనుసంధానించాలని ఈ ఏడాది ఎర్రకోట నుంచి తాము ఇచ్చిన పిలుపుకు మంచి స్పందన వస్తోందని ప్రధాన మంత్రి అన్నారు. ఈరోజు ఉదయం ప్రసారమైన మన్ కీ బాత్ ప్రసంగంలో ప్రధానమంత్రి మాట్లాడుతూ... ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని యువత రాజకీయాల్లోకి రావడం వల్ల వారి అనుభవం, ఉత్సాహం వికసిత భారతదేశ లక్ష్యాన్ని సాధించడానికి దోహదపడతాయని, వారు వేసే అడుగు వారి భవిష్యత్తును, దేశ భవిష్యత్తును కూడా మారుస్తుందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు.

--------------------------BYTE-------------------------

అంతరిక్ష రంగంలో చేపట్టిన సంస్కరణల వల్ల దేశంలోని యువతకు ప్రయోజనం కలిగిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. గత సంవత్సరం ఇదే రోజున చంద్రయాన్-3 చంద్రుని దక్షిణ భాగంలోని శివ-శక్తి స్థలంలో విజయవంతంగా ల్యాండ్ అయిందని, ప్రపంచంలోనే ఈ ఘనత సాధించిన తొలి దేశంగా భారత్ నిలిచిందని నరేంద్ర మోదీ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

--------------------------BYTE-------------------------

ఈ ఏడాది హర్ ఘర్ తిరంగా - పూరా దేశ్ తిరంగా ప్రచారం పతాక స్థాయికి చేరడం సంతోషం కలిగిస్తోందని, హర్ ఘర్ తిరంగా వెబ్‌సైట్‌లో కూడా ఐదు కోట్లకు పైగా సెల్ఫీలు పోస్ట్ అయ్యాయని, ఈ ప్రచారం మొత్తం 'ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్' ను ఆవిష్కరించిందని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

దేశంలో అనేక స్టార్టప్ టీమ్‌లు పర్యావరణాన్ని ప్రోత్సహించే ప్రయత్నాలలో పాలుపంచు కుంటున్నందుకు సంతోషిస్తున్నానని ప్రధాన మంత్రి అన్నారు. బొమ్మల రీసైక్లింగ్ కూడా పర్యావరణ పరిరక్షణకు దోహద పడుతుందని, పిల్లలు కొంతకాలం వాడి వదిలేసిన బొమ్మలను రీ సైక్లింగ్ తో వాటిని ఉపయోగించే ప్రదేశాలకు విరాళంగా ఇవ్వాలని పిలుపు ఇచ్చారు.

ఈ నెల 19వ తేదీన ప్రపంచ సంస్కృత దినోత్సవం జరుపుకున్న సందర్భాన్ని ప్రస్తావిస్తూ, ప్రపంచంలోని అనేక దేశాల్లో సంస్కృత భాషపై వివిధ రకాల పరిశోధనలు, ప్రయోగాలు జరుగుతున్నాయని, సంస్కృతాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలు నిరంతరం కొనసాగాలని ప్రధానమంత్రి ఆకాంక్షించారు.

పిల్లల ఆరోగ్యం కోసం వారికి పౌష్టికాహారం అందించడం దేశం ప్రాధాన్యత అని, నూతన విద్యా విధానానికి పౌష్టికాహార ప్రచారాన్ని అనుసంధానం చేసి నిర్వహిస్తున్న 'పోషణ్ భీ- పఢాయీ భీ' ప్రచారం పిల్లల సమతుల అభివృద్ధిపై దృష్టి సారించిందని ప్రధాని తెలిపారు.
పారిస్‌లో త్వరలో జరిగే పారాలింపిక్స్ లో పాల్గొనే. మన దివ్యాంగ క్రీడాకారులను #cheer4bharatతో ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు.
**NSD**

## EVE. PM LAKHPATI DIDI

నూతనంగా లక్ పతి దీదీ లుగా ఉన్నతి సాధించిన 11 లక్షల మంది మహిళలకు ప్రధానమంత్రి నరేంద్ర మోది ప్రశంసా పత్రాలను అందజేశారు. మహారాష్ట్రలోని జల్ గావ్ లో ఈరోజు జరిగిన కార్యక్రమంలో ప్రధానమంత్రి వారితో సంభాషించారు. దేశ భవిష్యతును నిర్మించడంలో భారత మహిళల శక్తి అత్యంత ప్రధానమైనదని మోదీ అన్నారు. గతంలో మహిళలకు ప్రవేశం లేని అన్ని రంగాలలోకి వారిని ప్రోత్సహించే దిశగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. మహిళా సాధికారతతో పాటు వారి భద్రత దేశానికి అన్నిటికన్నా అత్యంత ప్రధానమైనదని ప్రధానమంత్రి పేర్కొన్నారు. మహిళల పట్ల జరుగుతున్న అకృత్యాలు క్షమార్హం కావని, నిందితులు కఠినంగా శిక్షింపబడతారని చెప్పారు. ఆసుపత్రులు, పాఠశాలలు, కార్యాలయాలు, పోలీస్ వ్యవస్థ మహిళా భద్రతకు బాధ్యత వహించాలని, ఎలాంటి అలసత్వం చేయకూడదని ఉద్బోధించారు. మహిళల భద్రత - గౌరవం ప్రభుత్వపు, సమాజపు ప్రధాన భాద్యత అని

ప్రధానమంత్రి మరోసారి వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా 2 వేల 5 వందల కోట్ల రూపాయల రివాల్వింగ్ ఫండ్ ను ప్రధానమంత్రి విడుదల చేశారు. దీని ద్వారా 4.3 లక్షల స్వయం సహాయక బృందాల నుంచి 48 లక్షల మంది సభ్యులకు లబ్ధి చేకూరుతుంది. అలాగే 2 లక్షల 35 వేల 4 వందల స్వయం సహాయక బృందాలకు చెందిన 25.8 లక్షల మంది సభ్యులకు 5,000 రూపాయల బ్యాంకు రుణాన్ని కూడా ప్రధానమంత్రి ఈ సందర్భంగా విడుదల చేశారు. ఎన్ ఎస్ డి

**JITENDRA US MEET**

భారత్ - అమెరికా దేశాల పౌర న్యూక్లియర్ వాణిజ్య అంశం గురించి న్యూఢిల్లీలో జరిగిన ద్వైపాక్షిక సమావేశానికి కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అధ్యక్షత వహించారు. ఇరుదేశాల మధ్య సంక్లిష్టమైన శాస్త్ర, సాంకేతిక, శుద్ధ ఇంధన అంశాల గురించి సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు గాను ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ తెలిపింది. అంతర్జాతీయ అంతరిక్ష స్టేషన్ ఐ ఎస్ ఎస్ లోకి భారత వ్యోమగామిని గగన్ యాన్ మిషన్ ద్వారా పంపనున్నట్టు డాక్టర్ సింగ్ తెలిపారు. అంతరిక్ష రంగంలో ఇరుదేశాల మధ్య ఉన్న సహకార, సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటామని మంత్రి అన్నారు. అలాగే సెమీ కండక్టర్స్ , ఔషధ రంగం, శుద్ధ ఇంధన సాంకేతిక రంగాలలో మరింత పురోగతిని సాధించే దిశగా పనిచేస్తామని మంత్రి చెప్పారు. భారీ పరిశ్రమలలో, రవాణా రంగంలోనూ,

విద్యుత్ ఉత్పాదకరంగంలోనూ కార్బన ఉద్గారాలను తగ్గించేందుకు గ్రీన్ హైడ్రోజన్ మిషన్ ప్రాధాన్యమైనదని ఈ సందర్భంగా డాక్టర్ సింగ్ పేర్కొన్నారు..

**NSD**

మాండవీయ పారాలింపిక్స్

పారిస్ పారా లింపిక్స్ లో పాల్గొంటున్న భారత క్రీడాకారులకు తమ మద్ధతు తెలపాలని కేంద్రక్రీడా శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ దేశ ప్రజలను కోరారు. ఈ క్రీడలలో దేశం తరుపునుంచి 84 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. దేశ ప్రజలు cheer4bharat నినాదంతో క్రీడాకారులను ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ క్రీడలు ఈ నెల 28 న ప్రారంభం అవుత . ఎన్ ఎస్ డి

**Telangana CM**

ఒలంపిక్స్ క్రీడలలో పథకాలు సాధించే సామర్థ్యం ఉన్న క్రీడాకారులను తయారు చేయాలన్న ఉద్దేశంతో రానున్న విద్యా సంవత్సరంలో క్రీడా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు అంతర్జాతీయ కోచ్ లను ఆహ్వానిస్తున్నట్లు ఆయన చెప్పారు. హైదరాబాద్ గచ్చిబౌలిలో ఈరోజు జరిగిన మారథాన్ కార్యక్రమం ముగింపు సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ఇటీవల దక్షిణ

కొరియాను సందర్శించానని సీయోల్ లోని దక్షిణ కొరియా జాతీయ క్రీడా విశ్వవిద్యాలయం ఒలంపిక్ క్రీడలలో పథకాలను సాధించే అట్లెట్లను తయారు చేసిందని చెప్పారు. ఆ విశ్వవిద్యాలయంతో ఒప్పందం చేసుకున్నామని, తద్వారా హైదరాబాద్లో క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటు అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

**NSD**

చిరాగ్ పాశ్వాన్ ప్రెసిడెంట్

లోక్ జనశక్తి పార్టీ (రాంవిలాస్ పాశ్వాన్) వర్గం అధ్యక్షుడిగా కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ ఎంపికయ్యారు. రాంచీలో ఈరోజు జరిగిన పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుల సమావేశంలో ఆయన ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. జార్ఖండ్, హర్యానా, జమ్మూ కశ్మీర్ లలో త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల గురించి చర్చించినట్లు, పాశ్వాన్ చెప్పారు. జార్ఖండ్ లో జరిగే ఎన్నికలలో బిజెపితో కలిసి పోటీ చేయడమా లేదా ఎవ్వరితో పొత్తు లేకుండా ఒంటరిగా పోటీ చేయాలన్న అంశం గురించి ఆలోచిస్తున్నట్లు ఈ సందర్భంగా చిరాగ్ పాశ్వాన్ తెలిపారు.

ఎన్ ఎస్ డి

**PROTESTING ANSAR**

బంగ్లాదేశ్ ఢాకాలోని ఆ దేశ ప్రధాన సచివాలయం ఈరోజు మరొకసారి స్తంభించింది. పారామిలటరీ కి అనుబంధంగా పనిచేస్తున్న సహాయక బృందం తమ కోరికలను నెరవేర్చాలన్న డిమాండ్లతో మధ్యాహ్నం 12 గంటలకు సచివాలయాన్ని దిబ్బందనం చేసింది. సచివాలయం లోపల ఉన్న ఉద్యోగులు

కానీ, సందర్శకులు బయటకు రాకుండా, అలాగే వెలుపల నుంచి ఏ ఒక్కరూ లోనికి వెళ్లకుండా పూర్తిగా అన్ని గేట్లను మూసివేసింది. బంగ్లాదేశ్ ఆన్ సార్ అని పిలవబడే ఈ పారామిలటరీ సహాయక బృందం గత రెండు రోజులుగా తమకు వాగ్దానం చేసిన హామీలు నెరవేర్చాలని కోరుతూ నిరసన వ్యక్తం చేస్తోంది. **NSD**

**KGS** **BJP - CONGRESS**

The BJP has welcomed the Prime Minister Narendra Modi led government for approving the Unified Pension Scheme, UPS. Addressing media in New Delhi, senior BJP leader Ravi Shankar Prasad said that the Prime Minister is sensitive and listened to the demands of employees and constituted a committee and its report was approved by the Union Cabinet.

Mr Prasad also hit out at the Congress over the old pension scheme which the party has made a political issue. Mr Prasad questioned the Congress and party leader Rahul Gandhi as to why it has not implemented the old pension scheme in Himachal Pradesh in the last two years as promised by it.

**( Byte- Ravi Shankar Prasad)**

**NARCOTICS CONTROL BUREAU**

Union Home and Cooperation Minister Amit Shah today virtually inaugurated the regional unit office of Narcotics Control Bureau in Nava Raipur, Chhattisgarh. On this occasion, a review meeting on the drug scenario in Chhattisgarh was also held under the chairmanship of the Union Home Minister. Chhattisgarh Chief Minister Vishnudev Sai, Union Minister of State for Home Nityanand Rai and Chhattisgarh Deputy Chief Minister Vijay Sharma along with senior officials of the Central and State Government attended the meeting.

On this occasion, Mr. Shah said that Prime Minister Narendra Modi's resolve to make the country drug-free by 2047, the centenary year of India's independence, is now becoming the resolve of every countryman. He said that illegal trade of narcotics is linked to national security. The money earned from this promotes terrorism and leftwing extremism and weakens the country's economy. He said that there is a need to dismantle the network of illegal trade in a ruthless manner. He said government will move forward with a zero tolerance policy against it.

The Union Home Minister, during his Chhattisgarh visit, also launched the "Peepal for People" campaign in Nava Raipur. This campaign is being run under the campaign "Ek Ped Maa Ke Naam". Under this, more than one lakh plants of local species will be planted in this area. So far, more than 21 thousand Peepal trees have been planted here.

**EVE. PM LAKHPATI DIDI**

Prime Minister Narendra Modi today distributed certificates to 11 lakh new Lakhpati Didis in a function organised at Jalgaon in Maharashtra. The Prime Minister also felicitated Lakhpati Didis and discussed with them about their businesses.

Addressing the gathering Prime Minister noted that women power of India has always contributed to building the future of society and the nation

He underlined that the government is working towards opening all sectors for women which were once restricted for them. Mr. Modi noted that safety of women is top priority of the nation along with their empowerment. The Prime Minister said that atrocities against women are an unpardonable sin and the guilty must not be spared. He added that public institutions like hospitals, schools, offices or the police system should be made accountable and any negligence on their past is unacceptable.

Mr. Modi said our biggest responsibility as a society and as a government should be to protect the lives and dignity of women

**PREZ-JANAMASHTAMI GREETINGS** President Droupadi Murmu has extended greetings to all citizens and Indians living abroad on the eve of Janmashtami today. In her message, the President said that this festival of joy inspires us to dedicate ourselves to the divine ideals of Bhagwan Shri Krishna. Ms. Murmu highlighted that the Shrimad Bhagavad Gita, the dialogue between Shri Krishna and Arjuna, is an eternal source of inspiration and enlightenment for all humanity. She further urged everyone to imbibe the teachings of Bhagwan Shri Krishna and resolve to work for the progress and prosperity of the country

**MANDAVIYA-PARALYMPICS**

Sports Minister Dr. Mansukh Mandaviya has urged the nation to support Indian athletes participating in the forthcoming Paris Paralympics beginning on the 28th of this month. In a social media post, Dr. Mandaviya noted that the country's largest contingent ever, comprising 84 athletes, will take part in these Paralympics. He added that all countrymen should raise the slogan Cheer4Bharat and encourage the players.

**NASA ASTRONAUTS-SPACEX**

Two NASA astronauts, Sunita Williams and Barry Wilmore, will return to Earth in February 2025 with SpaceX. They were originally on an eight-day mission but will now spend around eight months in orbit due to issues with their Boeing Starliner spacecraft. A report:

The astronauts Sunita Williams and Barry Wilmore have been aboard the International Space Station (ISS) beyond their planned mission duration due to unforeseen circumstances, making this rescue mission a critical operation. SpaceX's mission will involve sending a specially modified Crew Dragon spacecraft

to the ISS. The spacecraft will be equipped with advanced life support systems and additional provisions to ensure the astronauts' safety during their journey back to Earth.NASA Administrator Bill Nelson has expressed confidence in SpaceX's ability to execute the mission successfully. The mission is scheduled to launch in the first quarter of 2025, with a detailed timeline and launch date to be announced in the coming months.The news has been met with relief from the space community and the families of the astronauts. The mission underscores the importance of international collaboration and the resilience of space exploration efforts.